

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

ఆదివారం 3 నవంబర్ 2024 4 పేజీలు




# ఆనాటి మూడుతాళ్ళు

# నేటి మోర్తాడ్





**సూర్య మోర్తాడ్**

ఒకనాటి తెలంగాణ పోరాట పురిటి గడ్డ. తుపాకీ తూటాలకు ఎదురొడ్డి పోరాడిన నేల. ముసలమ్మా పెద్ద చెరువు, పురాతనమైన ఆలయం, రోజు రోజుకు పెరుగుతున్న గ్రామ పరిధి విస్తీర్ణం, అందుబాటులోకి వచ్చిన ఉన్నత విద్య అవకాశాలు వెరసి మోర్తాడు చరితం. ఒకప్పుడు మూడు తాళ్లుగా పిలువబడి కలనుసారంగా మోర్తాడ్ గా నామకరణం చేసుకొని మోర్తాడ్‌గా పేరొంది, ఎన్నో ఘన చరితలకు ప్రాణం పోసింది. 2లో..

ధాన్యం కొనుగోలు కేంద్రాలను

## వెంటనే ప్రారంభించాలి

- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి
- రైస్ మిల్లుల వద్ద తాలు పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు
- ధాన్యం కొనుగోళ్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగో ళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత (మిగతా 2లో)





వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో

## తూకం పక్కాగా వేయాలి

**సూర్య సదాశివనగర్**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం పక్కాగా వేయాలని, ధాన్యంలో చెత్త లేకుండా ప్యాడీ క్లీన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శనివారం రామారెడ్డి మండలం పోసాని పేట్ గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శిం చారు. ఈ సందర్భంగా (మిగతా 2లో)



వడ్ల కొనుగోలు కేంద్రాలను

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు**

**సూర్య సదాశివనగర్**

సదాశివనగర్ మండలంలోని కుప్రియల్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ప్రారంభించారు. కేంద్రాల(మిగతా 2లో)



# ఆనాటి మూడుతాళ్లు నేటి మోర్తాడ్

**సూర్య మోర్తాడ్**

శతబ్ద కాలం క్రితం రవాణా సౌకర్యాలు అంతంత మాత్రమే. సైకిళ్లు, ఎడ్ల బండ్లు, మాత్రమే రవాణా సౌకర్యాలకు ఉపయోగించేవారు. అలాంటి పరిస్థితుల్లో ప్రస్తుతం పాత బస్టాండ్ ఉన్న ప్రాంతంలో చాలా ఎత్తైనా మూడు తాడి చెట్లు ఉండేవట. ఇతర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చేవారికి ఈ మూడు తాడి చెట్లు గుర్తింపుగా ఉండేవి. ఎవరైనా ఎక్కడికి వెళుతున్నారని అడిగితే మూడు తాళ్ల ఊరికి వెళుతున్నామని చెప్పేవారట. ఆలా గుర్తింపుగా ప్రారంభమైన మూడు తాళ్లు అది కాస్త ముడ్తాడ్ గా తదనంతరం మోర్తాడ్ గా పరిణితి చెందింది. దాదాపు 17 వేల జనాభా కలిగిన మోర్తాడ్ ప్రస్తుతం ఈ ప్రాంతం లోనే అతి పెద్ద మండలంగా గుర్తింపు పొందింది. ఇప్పటికి పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో గ్రామ చిరునామా మోడ్తాడ్ గానే ఉంది. నిజామాబాద్, కరీంనగర్ కు పోయే రహదారి గతంలో ఆర్ టి సి బస్టాండ్ కు కిలోమీటర్ పైగా దూరంలో గ్రామం ఉండేది. ప్రజలు గ్రామానికి రావాలంటే కాలినడకన లేదా సైకిళ్ల ద్వారా గ్రామానికి చేరుకొనేవారు. ఉదయం వేళలో ఒకే ఒక్క బస్సు ఉండేది. అలాంటి గ్రామం అభివృద్ధి బాటలో దూసుకుపోతోంది. గ్రామం జాతీయ రహదారి కి ఆనుకొని ఉండటం, నాలుగు లైన్ల రహదారి గా మారానున్న నేపథ్యంలో భూముల ధరలకు



విపరీతంగా డిమాండ్ పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు రెక్కలొచ్చినట్లయింది. ప్రస్తుతం ఎకరా భూమి కోటి రూపాయలు పలుకుతోంది. దింతో బస్టాండ్ వైపే ఇళ్ళ నిర్మాణం చేపట్టడానికి ప్రజలు మొగ్గుచూపుతున్నారు. బస్టాండ్ నుండి గ్రామం వరకు నూతనంగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల అంత కలిసిపోయింది.

## సెంట్రల్ లైటింగ్

గత ప్రభుత్వ హయాంలో బస్టాండ్ నుండి గ్రామంలో గల గాంధి విగ్రహం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు. సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తేవడంతో గ్రామం కొత్త అందాలను సంతరించుకుంది. ప్రస్తుతం ఉన్న సురేష్ కాలాని ఏర్పాటు సమయం లో ఎవరు కూడా ఇళ్ల నిర్మాణం చేయడానికి ముందుకు రాని పరిస్థితి. ఇప్పటి పరిస్థితి చూస్తే ఒక్కో ప్లాట్ ధర లక్షల్లోకి చేరింది. ఇక మండల కార్యాలయాల సముదాయలు గ్రామానికి దూరంగా ఉండేవి. ఇప్పుడు ఆర్ టి సి బస్టాండ్ సమీపానికి చేరువయ్యాయంటే గ్రామ విస్తీరణ ఎంత వేగంగా పెరుగుతూ వస్తుందో దీన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. కేవలం ఒక ఉన్నత పాఠశాలతో ప్రారంభమైన మోర్తాడ్ లో ప్రస్తుతం రెండు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ఓపెన్ యూనివర్సిటీ, అధ్యాయ కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. దింతో మండలం పరిధి గ్రామాల విద్యార్థులకు విద్య పట్ల ఆసక్తి పెరిగింది. ముక్యంగా బాలికలు అధిక సంఖ్యలో డిగ్రీ విద్య వైపు ఆకర్షితులవుతున్నారు. దాదాపు ఆరు దశబ్దాలుగా ఎదురు చూసిన నిజామాబాద్, పెద్దపల్లి రైల్వే లైన్ కూడా ప్రారంభం కావడంతో పెరుగుతున్న గ్రామం మధ్య నుండి రైలు మార్గం ఉండటం వల్ల ఈ ప్రాంత ప్రజలకు సదుపాయాలు మెరుగు పడినట్లయింది. కొంతకాలం క్రితం సైకిళ్ళు, ద్విచక్ర వాహనాలకే పరిమితమైన గ్రామం నేడు అధికశాతం కార్లు పెరగడంతో, పెట్రోల్ బంకులు అందుబాటులోకి వచ్చాయి. ఈ పరిణామాలు గ్రామ అభివృద్ధి కి దోహదపడ్డాయి. మొత్తానికి మూడు తాళ్ల నుండి ప్రారంభమైన మోర్తాడ్ చరిత్ర, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధించి, మున్సిపాలిటీగా కూడా అవతరించిన ఆశ్చర్యపోవనవసరం లేదని రాజకీయ విశ్లేషకులు, గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

(మొదటి పేజి తరువాయి)

ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలునిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ., కామారెడ్డి జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంతో పాటు ధాన్యం కొనుగోళ్ళ ప్రారంభించడం జరుగుతున్నాయని తెలిపారు. కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అవసరమైన గోదాం లను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, పాల్గొన్నారు.

# రేషన్ షాపును ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్రంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నూతన రేషన్ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలో ఇటీవల ఖాళీగా ఉన్న రేషన్ షాపుల కొరకు పరీక్షల ద్వారా ఎంపికైన నిరుద్యోగులను మెరిట్ పద్ధతిన ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారికి రేషన్ షాప్ లు కేటాయిస్తూ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన కర్నాల శ్రీనివాస్‌కు కేటాయించిన రేషన్ షాపును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు బియ్యాన్ని సక్రమంగా అందించాలని, సమయపాలన పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాత రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్, ఎమ్మార్వో శివ ప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, నాయకులు తాటిపాముల లింబాద్రి, అందే దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధరలు పోందాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు లేకుండా రైతులకు మోసం జరగకుండా తూకం వేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే సహించేది లేదు అని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రైతులు సంతోషంగా ఉంటే గ్రామాలు, రాష్ట్రాలు, మన దేశం సుభిక్షంగా ఉంటుంది అని అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టిన వారిపైనా చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి అని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకం పక్కగా వేయాలి

(మొదటి పేజి తరువాయి)

కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం ను శుభ్ర పరచాలని(ప్యాడీ క్లీన్) మానిటరింగ్ అధికారిని ఆదేశించారు. అలాగే 40 కిలోల 600 గ్రాముల ధాన్యం బస్తాలో నింపి పక్కాగా తూకం వేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. వర్షాల వలన ధాన్యం తడిసి పోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రాం మోహన్, మానిటరింగ్ అధికారి యు. సాయిలు, రైతులుపాల్గొన్నారు.



## విద్యుత్ ప్రమాదాల నివారణపై రైతులకు అవగాహన

**సూర్య- బిక్కనూర్**

విద్యుత్ ప్రమాదాల నివారణకు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ శాఖ ఎస్సీ రమేష్ బాబు చెప్పారు. శనివారం మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ శివారులో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వ్యవసాయ పొలాల వద్ద ఉండే ట్రాన్స్ ఫార్మర్ ల వద్ద, బోరు కలెక్షన్ల వద్ద జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ సర్వీస్ వైరును ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలని, రాత్రి వేళల్లో విద్యుత్ ఇనుప డబ్బాలను ముట్ట వద్దని అవగాహన కల్పించారు. రైతులకు ఏవైనా సమస్యలు వస్తే వెంటనే స్థానిక విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ కళ్యాణ్ చక్రవర్తి, నాగరాజు, ఏ డి ఈ సుదర్శన్ రెడ్డి, ఏఈ సంకీర్త్, సిబ్బంది శ్రీకాంత్ మాణిక్యం, గ్రామ రైతులు పాల్గొన్నారు

## రాష్ట్ర రైతు కమిషన్ సభ్యునికి సన్మానం

**సూర్య మోర్తాడ్**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ ను కలిసి షాల్వా తో సన్మానించినట్లు డి సి సి బి డైరెక్టర్ మోత్కూ భూమన్న తెలిపారు. విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడాతూ మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందన్నారు. అంతేగాకుండా గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై కొద్దిసేపు ముచ్చటించినట్లు చెప్పారు. గతంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా గడుగు గంగాధర్ ఉన్నప్పుడు జిల్లాలో ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి జిల్లాలోనే మంచి గుర్తింపు పొందిన విషయాన్ని గుర్తుచేశారు. పేద, నిరుపేద ల పక్షాన పోరాడే మనస్తత్వం కలిగి ఉన్న గడుగు గంగాధర్ ను కాంగ్రెస్ కార్యకర్తలే కాదు ఇతర పార్టీల నాయకులు సైతం అభిమానిస్తారని గుర్తు చేశారు. రాష్ట్ర రైతు కమిషన్ సభ్యునిగా నియమితులైనందుకు గాను కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రవీణ్ గౌడ్, రత్నాకర్ గౌడ్, సుభాష్ జాదవ్, తదితరులు పాల్గొన్నట్లు స్పష్టం చేశారు.

# మినిమం బేసిక్ శాలరీ అమలుకు కృషి

### - నన్ను గెలిపించండి.. మీరు గెలవండి.. - పట్టభద్రులకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసా

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



కామారెడ్డి ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు వారికి ( మినిమం బేసిక్ సాలరీ ) కనీస వేతనం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు. శనివారం ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు పట్టభద్రులతో సమావేశం నిర్వహించి తనకు మద్దతు తెలుపాలని కోరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని సమాన పనికి సమాన వేతనం చెల్లించే విధంగా చర్యలు తీసుకుని కోటి మంది ప్రైవేట్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి వారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.. రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని నన్ను గెలిపించండి–మీరు గెలవండి అని పట్టభద్రులకు పిలుపునిచ్చారు... కామారెడ్డి జిల్లా కేంద్రం లో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలు లేకపోవడం చాలా బాధాకరమని తాను ఎమ్మెల్సీగా గెలిస్తే పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలు నెలకొల్పుతానని హామీ ఇచ్చారు.. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపుతానని.. ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేసి పట్టభద్రులకు అండగా ఉంటానని అన్నారు.. ప్రైవేటు డిగ్రీ,పీజీ కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు విడుదల గాక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. వారికి ప్రతి 3 నెలలకు ఒకసారి విడుదల అయ్యే విధంగా వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు..ప్రైవేట్ స్కూల్ , కళాశాల ల పర్మిషన్ సమయం లో కొన్ని కఠిన నిబంధనలు ఉన్నాయని.. వాటిని సులభతరం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత ప్రభుత్వం నుండి వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు, పట్టభద్రుల సంక్షేమానికి ఒక నిధి ఏర్పాటు చేసి వారి అవసరాల కోసం ఖర్చు చేస్తానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలలో పనిచేస్తున్న పార్ట్ టైం , గెస్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు..

**నవంబర్ 6లోపు ఓటును నమోదు చేసుకోవాలి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చివరి తేదీ నవంబర్ 6 వరకే ఉందని .కేవలం 5 రోజులు మాత్రమే మిగిలి ఉందని.. ఓటరుగా నమోదు కోసం 924 002 1444 నెంబరుకు మిస్డ్ కాల్ ఇస్తే తమ సిబ్బంది మీ వద్దకు వచ్చి ఓటరు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు.. ఓటరు నమోదు కోసం .డిగ్రీ మెమో ఒరిజినల్ లేదా ప్రొవిజినల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు, ఓటర్ ఐడి కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడి అన్నింటిని ఈ నెంబర్‌కు 91602 94441 వాట్సాఫ్ చేస్తే తమ సిబ్బంది సహకరిస్తారని అన్నారు..లేదా గూగుల్ ఫామ్ లింక్ తో https://forms.gle/qJLBhGj5m8ortUoD8 నమోదు చేసుకో వచ్చని వెల్లడించారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు నవంబర్ 1, 2021లోపు డిగ్రీ పూర్తి చేసి ఉన్నవారు అర్హులు. అని పేర్కొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి: బంగ్లా దేవేందర్

**సూర్య ,భీమ్‌గల్**



ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి మూచ్కూర్ సొసైటీ చైర్మన్ బంగ్లా దేవేందర్ అన్నారు.మూఛ్కూర్ సొసైటీ పరిధిలోని రహత్ నగర్, కొత్త తండ, తాళ్లపల్లి, దేవక్కపెట్, గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. రైతులు దళారులకు అమ్ముకోని మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూరెడ్డి గంగారెడ్డి , డైరెక్టర్లు భూరెడ్డి రాజన్న ,క్రైరి లక్ష్మి దశగౌడ్,తెడ్డు లావణ్య అశోక్,మలావత్ వెంకటేష్, ఓడ్యాల లక్ష్మణ్,గాండ్ల బాలయ్య,బంగ్లా లక్ష్మి నర్సాగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొదిరే స్వామి, మండల నాయకులు కొరడి రాజు,జేజే నర్సయ్య ,అనంత్ రావు,కుంట రమేష్,గోపాల్ నాయక్,కొరడి లింబాద్రి , సేవాలాల్ మరియు ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు రైతులు సంగ సిబ్బంది పాల్గొన్నారు.

## చనిపోయిన వారి ఆత్మల పండగను జరుపుకున్న క్రైస్తవ సోదరులు

**- క్రైస్తవ మైనారిటీ అధ్యక్షుడు కరంగుల సుజిత్**

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ సీఎస్ఐ చర్చ్ ఫాదర్ రెవ్ ఇ ప్రభాకర్ ఆధ్వర్యంలో చనిపోయిన క్రైస్తవ సోదరుల ఆత్మల పండగను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఫాదర్ ప్రభాకర్ మాట్లాడుతూ చనిపోయిన ఆత్మల గౌరవార్థం వారిని స్మరించుకుంటూ ఆల్ సోల్స్ డేని ప్రతి సంవత్సరం నవంబర్ 2న క్రైస్తవులు జరుపుకుంటారు. జరిపారు జరుపుకున్నారు, చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా చర్చ్ ఎల్లారెడ్డి ఇంచార్జ్ పాదర్ రెవ్ ఇ ప్రభాకర్ ఆత్మల ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. ఆల్ సోల్స్ డే నవంబర్ 2న ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవ సోదరులకు ఒక ముఖ్యమైన రోజు అని అన్నారు. వారి ఆత్మల పండగ" వేడుకల్లో భాగంగా అక్టోబర్ చివరి రోజున నవంబర్ 2న ఆల్ సోల్స్ డే ఉన్నాను. నిత్యజీవం పొందిన క్రైస్తవుడు సభ్యులను గుర్తుచేసుకోవడానికి ఈ పండుగను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పండుగ లో విశ్వసిస్తున్న ఆత్మల కోసం ప్రార్థనలు చేశామని ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షుడు కారంగుల సుజిత్ తో పాటు శేఖర్, ప్రభు కుమార్, బ్రమ్మం రాజా ఏలేషా,చైతన్య, నాని పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

**- పాఠశాల పీడీ సబాత్ కృష్ణ.**

**సూర్య, నాగిరెడ్డి పేట్**

నాగిరెడ్డి పేట్ మండల కేంద్రంలోని గోపాల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన ఇద్దరు విద్యార్థులు కార్తీక్, అంకిత లు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ సబాత్ కృష్ణ తెలిపారు.ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ వివరాలు తెలిపారు. ఈనెల ఏడవ తేదీన మేడ్చల్ లో రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు జరుగనున్నాయని, ఈ పోటీల్లో పాఠశాల నుంచి రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన ఇద్దరు విద్యార్థులు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రామిరెడ్డి, ఉపాధ్యాయులు రాము,కవిత తదితరులు విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటిల్లో తమ ప్రతిభను చాటాలని, మెడల్ సాధించాలని వారు కోరారు.

## వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**- జిల్లా సిపిఐ నాయకుడు వెంకట్ గౌడ్ డిమాండ్**

**సూర్య,లింగంపేట్**



తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆయన శనివారం లింగంపేట మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించి పరిశీలించి రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరిని గతంలో కొనుగోలు కేంద్రాల్లో దసరా కంటే ముందే తూకం ప్రారంభించే వాళ్ళని రైతులు వరి కొనుగోలు కేంద్రాల్లో 15 రోజులుగా వరి ధాన్యాన్ని ఆరబెట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం కోసం ఎదురు చూడడం జరుగుతుందన్నారు.వెంటనే ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి రైతుల ధాన్యాన్ని తూకం వేసి రైతులను ఆదుకోవాలని కోరారు.కొనుగోలు కేంద్రాల వద్ద టాపర్స్ లేక రైతులు కిరాయి తీసుకొని సుమారుగా ఒక ఎకరం ఉన్న రైతులకు టాపర్ల కోసం 2000 రూపాయలు ఖర్చు అవుతుందని ఓవైపు గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బంది పడుతుంటే టాపర్లు సంబంధించిన ఖర్చు రైతు మీద భారం పడుతుందని దుయ్యబట్టారు.లింగంపేట్ కొనుగోలు కేంద్రాల వద్ద కనీసం రైతులు వరి ధాన్యం అరోపోసుకోవడానికి స్థలం కూడా లేదని ప్రైవేట్ స్థలాల వద్ద ధాన్యం ఆరపెట్టితే తల యాజమాన్యం బెదిరిస్తుందని పేర్కొన్నారు.సొసైటీ కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వీరి వెంట మండల నాయకులు భాస్కర్,సావిత్రి,రమేష్ అన్నారు.

## వరి ధాన్యాన్ని రైతులు జాతీయ రహదారిపై ఆరబెట్టవద్దు

**సూర్య- బిక్కనూర్**



వరి ధాన్యాన్ని రైతులు 44వ జాతీయ రహదారిపై ఆరబెట్టవద్దని, ఎస్సై సాయి కుమార్ రైతులకు సూచించారు. శనివారం జాతీయ రహదారిపై రైతులు ఆరబెట్టిన వరి ధాన్యపు కుప్పల వద్దకు వెళ్లి అవగాహన కల్పించారు. రోడ్డుపై దాన్యం ఆరబెట్టడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, రైతులు పండించిన ధాన్యాన్ని కల్లాలలో ఆరబెట్టుకోవాలని చెప్పారు. రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి ధాన్యాన్ని జాతీయ రహదారిపై ఆరబెట్టకుండా పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం..

**సూర్య ఆర్మూర్.**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి బిసి బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలు పాలభిషేకం చేశారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు కాస్మెటిక్, డైట్ చార్జీలు విడుదల చేసినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని రోజులుగా ఎదురు చూస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను అందించినందుకు హర్షం వ్యక్తం చేశారు ఈ. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సృజన , అసిస్టెంట్ ప్రిన్సిపల్ గంగాసాగర్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కామారెడ్డి ఎమ్మెల్యే

**సూర్య మాచారెడ్డి**



పాల్వంచ మండలంలోని భవానిపేట తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి శనివారం అకస్మితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో కాసేపు మాట్లాడారు అనంతరం విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పతాక వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య సదాశివనగర్**



జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఐకెపి సదాశివనగర్ మండలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యులు మదన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ ఈ క్యాంటీన్ లో అల్పాహారం, భోజనం, పిండి వంటలు, స్నాక్స్, కేటరింగ్ తదితర ఆహారపదార్థాలతో మహిళ స్వయం సహాయ సంఘాల ద్వారా నడపబడుతుంది అని అన్నారు. "మహిళాబి, వృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శం" అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐకెపి అధి కారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ముందు శనివారం రోడ్డు పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాజిత్ ఖాన్ తెలిపారు.ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశానుసారం ఎమ్మెల్యే నిధుల నుండి రోడ్డు పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అశ్వక్,గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు ఉపయోగపడే విధంగానే సమగ్ర కుల గణన

## - రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య, నిజామాబాద్**

సమగ్ర కులగణన అన్ని వర్గాల ప్రజలకు మంచి జగడానికేనని, కుల గణన జరిగితే కులాల వారిగా ఏవిందంగా న్యాయం చేయగలమోననే ఉద్దేశంతో కార్యక్రమం చేపట్టడం జరిగిందని, కుల సర్వేతో ఆర్థిక పరిస్థితి, ఉపాది తదితర విషయాలు పరిగణనలోకి వస్తాయని, ఎన్నికలకు ముందే తీర్మానించడం జరిగిందని నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే ఆర్. భూపతి రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మనాల మోహన్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని, అదేవిధంగా కులగణన అనేది ప్రభుత్వ కార్యక్రమయినా కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ ఇందులో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు. పూర్తిగా



ఉపకులల వారీగా జాబితా ప్రభుత్వాల వద్ద లేదని, బిజెపి సామాజిక న్యాయం చేస్తామని చెప్తున్నారే తప్పా కులగణన చేయలేదని ఆరోపించారు. పేదలకు న్యాయం, ఉపాధి కావాలన్నా ఆర్థికంగా ఎదగాలన్న నిర్దిష్ట జాబితా వుండాలని, అందుకే కుల గణన ముఖ్యమని ఆయన అన్నారు. తెలంగాణలో కులగనన చేసి అందరికీ న్యాయం అందించి దేశనికి ఆదర్శంగా నిలబడమే ప్రభుత్వ ఆలోచన ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సమగ్ర సర్వేలో జిల్లాలో గ్రామ పంచాయితీ సెక్రటరీలు, ఆశావర్కర్లు, ఉపాధ్యాయ౹ులకు సజావుగా సర్వే నిర్వహించడానికి కాంగ్రెస్ కార్యకర్తలుగా సహకరించాలని సూచించారు. ప్రాతిపదికన జనాభాను బట్టి రిజర్వేషన్ నిర్ణయించవచ్చని, ఇది ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచనతో తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కులగణన పూర్తి అయిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. ప్రధాని మోడీ ఇష్టమొచ్చినట్టు అబద్ధాలు మాట్లాడుతున్నాడని, తెలంగాణలో 6గారెంటీలు అమలు చేయడం లేదని మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. లిక్కర్, డ్రగ్స్ కు భూముల ఆక్రమణకు సూత్రదరులుగా కేసీఆర్ కుటుంబం వుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి బిసి కమిషన్ ఏర్పాటు చేశారని, బిసి సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని భూపతి రెడ్డి అన్నారు. బిజెపి నాయకులు చెప్పిన పసుపు బోర్డు ఎక్కడ వుందని, స్మార్ట్ సిటీ ఎక్కడ వుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంస్ చైర్మన్ తారాచంద్, డిసిసిబి వైస్ చైర్మన్ చంద్ర శేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎస్పీ సింధూ శర్మ..!

**సూర్య, ఎల్లారెడ్డి**

వార్షిక తనిఖీలో భాగంగా శనివారం ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ తనిఖీ చేశారు ఎల్లాడి డివిజన్ పరిధిలోని . పోలీసు స్టేషన్ లో నిర్వహణ, పరిసర ప్రాంతాలు, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసుల డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కొత్త చట్టాలను ప్రతి పోలీస్ స్టేషన్ నందు అమలు పరచాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు సర్కిల్ పరిధిలో తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ కు సూచించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని, డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు,



ల్లో పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. హత్యలు, హత్యాయత్నాలు, క్రైమ్ ఎగైనెస్ట్ ఉమన్, గర్ల్ మిస్సింగ్, ప్రాపర్టీ కేసులు, తదితర కేసుల రికార్డ్స్‌ను పరిశీలించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద్ర నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ కు ఆదేశించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ముఖ్యమైన కేసులు, . స్టేషన్ లోని క్రైమ్ రికార్డ్స్‌ను, కేసు డైరీ, రిజిస్టర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెందారు ఆమె మాట్లాడుతూ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ కు తగిన సూచనలు చేశారు. అనుమానం ఉన్న వ్యక్తులను గుర్తించి బైండోవర్ చెయ్యాలని సూచించారు. ఆయా ప్రదేశాలలో నిఘా ఉంచాలని, అదే విధంగా రాత్రి, పగల బీట్ల పనితీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు. చట్టాలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలన్నారు, అనంతరం స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ వారి ఉద్యోగ భాధ్యతలను వివరించి ప్రజలతో ఎలా మెలగాలనే దానిపై సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి

**సూర్య, బోధన్**



సాలురా మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ శశిభూషణ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్నా రవి, సాలురా గ్రామ పార్టీ అధ్యక్షులు అల్లే జనార్ధన్, ఏఎంసీ వైస్ చైర్మన్ చీల శంకర్, సలాంపాడ్ వెంకటేశ్వరరెడ్డి, సాలురా గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేజీ గంగారాం,సోక్కం రవి,హుంసా కాంగ్రెస్ అధ్యక్షులు మూర్గే శంకర్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**సూర్యమాక్లూర్**



మండలంలోని మందాపూర్ గ్రామంలో పశువులకు శనివారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు వైద్యాధికారులు కిరణ్ దేశ్పందే,ఉమామసహేర్ తెలిపారు.సుమారు 109 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేశమన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది వినిత,కల్యాణి,పాషా,గంగాధర్, పుష్ప,మహేశ్వరి, గోపాలమిత్ర సుధీర్,పాల్గొన్నారు.

# మండల కార్యవర్గ సమావేశం

## -11 కోట్ల మంది బీజేపీలో సభ్యులుగా చేరారు.

## - కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి.

**సూర్య-బీబీపేట**



కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని బీబీపేట మండల కార్యవర్గ సమావేశం మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ భవనంలో మండల అధ్యక్షుడు బట్టుపల్లి రంజిత్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ గత సెప్టెంబర్ 2 న ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రధాని నరేంద్ర మోది గారు ప్రారంభించిన అనంతరం 2 నెలల కాలంలో 11 కోట్ల మంది బీజేపీలో సభ్యులుగా చేరారనీ, బీజేపీ లో చేరేందుకు యువత, మహిళలు, వృద్దులు అందరు సిద్ధంగా అన్నారనీ అన్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అన్ని రాష్ట్రాల్లో బీజేపీ సభ్యత్వం పెరిగిందనీ అన్నారు. సభ్యత్వ నమోదులో తెలంగాణ ముందంజలో ఉందనీ అన్నారు. కామారెడ్డి జిల్లాలో కూడా బీజేపీ సభ్యత్వం గతంతో పోలిస్తే రెట్టింపు అయ్యిందని అన్నారు. అలాగే క్రియాశీల సభ్యులు కూడా గణనీయంగా పెరిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బట్టుపల్లి రంజిత్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోసు శివకుమార్,ఓబీసీ మొర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కరాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు లింగాల రాజగౌడ్, మండల ప్రధాన కార్యదర్శులు పిడుగు శ్రీనివాస్,అల్లం ప్రవీణ్ వివిధ గ్రామాల అధ్యక్షులు మండల అధ్యక్షులు, మండల కార్యకర్త నాయకులందరూ పాల్గొన్నారు.

# బహుజన సమాజ్ పార్టీ సభ్యత్వ నమోదు

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి నియోజకవర్గ కేంద్రంలో శని వారం బహుజన సమాజ్ పార్టీ సభ్యత కార్యక్రమం ను ఎల్లారెడ్డి పట్టణ కమిటి అధ్యక్షులు మార్లు సాయిబాబు ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా బహుజన సమాజ్ పార్టీ, జిల్లా సీనియర్ నాయకులు హరిలాల్, సిద్ది రాములు, నవీన్, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో టౌన్ ఉపాధ్యక్షులు , కూసుల కంటి సాయిలు,బాగయ్య బాలరాజు, బాలయ్య బాలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి

## - బోధిరే స్వామి

**సూర్య,భీమ్‌గల్:**

గతంలో ఉన్న ప్రభుత్వాల మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతిగా నిలుస్తోందని భీమ్‌గల్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొదిరె స్వామి అన్నారు.శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే రైతు పక్ష పార్టీ దానికి నిదర్శనమే రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసింది అవి రైతు రుణమాఫీ, సన్న వడ్లలకు బోనస్,వర్షాలకు పంట నష్టపోతే నష్టపరిహారం చెల్లించిందని తెలిపారు.ఉచిత కరెంటుకి బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ పార్టీ,బీఆర్ఎస్ హాయంలో రైతులకు 12గంటల కరెంట్ ఇచ్చిన దాఖలాలు ఎక్కడా లేవు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24గంటల కరెంట్ ఇస్తుంది కావాలంటే ఒకసారి లాగ్ బుక్ చెక్ చేసి మాట్లాడడం మంచిదని, నోరు ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేదిలేదన్నారు. గతంలో మంత్రిగా ఉన్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పంటలు నష్టపోతే కనిసం రైతులను పలకరించినా దాఖలాలు లేవు,అలాంటి మీరు రైతుల గురించి,కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకులపై మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.గతంలో ధాన్యం కొనుగోలులో ఒక్కొక్క రైతు నుండి క్వింటాల్ కి 10 కిలోల చొప్పున కడ్త పేరుతో 30 నుంచి 50 వేల వరకు దోచుకున్న చరిత్ర మీ పార్టీదని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత యాసంగిలో ఒక్క రైతుకు దగ్గర కడ్త తీయకుండా కొనుగోలు చేసిన చరిత్ర మా కాంగ్రెస్ ప్రభుత్వానిది అని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రైస్ మిల్లర్లతో కుమ్మక్కై అంతులేని అవినీతి చేసిందని అన్నారు.ఈరోజు రేపు పూర్తి స్థాయిలో ధాన్యం కోనుగోలు ప్రారంభం అవుతాయని,రైస్ మిల్లకు అలాట్మెంట్ జారీ అయిందని,రైతులు ఎవరు అధైర్యపడవద్దుని తెలిపారు.ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను కూడా ఒకటి ఒకటిగా అమలు చేస్తుందని అన్నారు.బీఆర్ఎస్ చేసిన అప్పులు, తప్పులు కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దితే ఊరుకునేది లేదని,కాంగ్రెస్ పార్టీపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని బీఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య,బీసీ సెల్ అధ్యక్షులు కోరాడి రాజు,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు నాగేంద్రబాబు,మహిళా అధ్యక్షురాలు కల్పన, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్నారెడ్డి, నాగేష్,దొనకంటి రాజేష్, రంజిత్, మీరాజ్, కలీం, గంగాధర్,అజార్,జుబేర్,జిషాన్,రమేష్, సాయిబాబా,సల్మాన్,సలీం తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి జీవితం పురుగుల మందుకు దారి తీసింది

## - పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**సూర్య కమ్మర్పల్లి**



కమ్మర్పల్లి మండలం హాసకొత్తూర్ గ్రామానికి చెందిన నేవూరి హన్మాండ్లు వయస్సు 65 సంవత్సరాలు ఇతను గత కొన్ని సంవత్సరాల నుండి మామిడి కొలనులో పని చేస్తుండే వాడు సజావుగా సాగుతున్న జీవితంలో పెద్ద కొడుకు భార్య చనిపోవడం వల్ల మతిస్థిమితానికి లోనాయ్యడు మరియు ఒంటరిగా ఉండటంతో మనస్థాపానికి గురై జీవితం పై విరక్తి చెంది స్వ గ్రామంలో పెద్దమ్మ గుడి వద్ద కొత్త చెరువు గల బర్ల మంద దగ్గర చెట్ల పొదలలో మూడు రోజుల కిందట పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని చనిపోయాడని మృతుడి యొక్క చిన్న కొడుకు నరేందర్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు ప్రారంభిస్తున్నట్లు కమ్మర్పల్లి ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.